# బైబిలునందు బాప్తిస్మము

> ''అయితే యేసు వారియొద్దకు వచ్చి – పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను'' (మత్తయి 28:18–20).

బైబిలులో, బాప్తిస్మము విశ్వాసంతో ఎంతగా జత చేయబడిందంటే, విశ్వాసం యొక్క మేలులు బాప్తిస్మంతో సంబంధం కలిగియుండేలా చేయబడ్డాయి. ఈ హేతువునుబట్టి, విశ్వాసంనుండి బాప్తిస్మాన్ని గాని – బాప్తిస్మంనుండి విశ్వాసాన్ని గాని వేరుచేయ కుదరదు. క్రైస్తవుడుగా చేయబడే విధానానికి సంబంధించి ఒకటి లేకుండ మరొక దానిని చర్చించ వీలుపడదు. మరియు రక్షణ యొక్క దీవెనలు రెండవది లేకుండ ఏ ఒక్క భాగంతోను జతకూడియుండవు.

నూతన యెరూషలేము బైబిలు ఫుట్ నోట్‌లో యిలా ఉంది:

> బాప్తిస్మము విశ్వాసంతో పోల్చి తారతమ్యాన్ని తెలుపలేదు గాని అది దానితో పోతుంది, ... విశ్వాసానికి బాప్తిస్మానికి పౌలు ఒకే ఫలితాలను ఆరోపించాడు. ... పాపి నీళ్లలో ముంచబడతాడు ... ఆ విధంగా క్రీస్తుతో ''సమాధి'' చేయబడతాడు (లేక పాతిపెట్ట బడతాడు) ... [గలతీ. 3:26; కొలస్సీ. 2:12 చూడు].[1]

బైబిలు యొక్క అవలోకనము లేక దృష్టినుండి విశ్వాసంతో బాప్తిస్మానికి ఉండే బాంధవ్యాన్ని బట్టి బాప్తిస్మాన్ని గూర్చిన పఠనము దాని ప్రాముఖ్యతను స్థాపిస్తుంది.

లేఖనాలను మనం పరిశీలిస్తుండగా, ఆంగ్లంలోనుండి ఆయా తర్జుమాలను కూడా చూస్తాం:

NASB - New American Standard Bible
KJV - King James Version
NIV - New International Version
NKJV - New King James Version

ఈ పఠనంలో ప్రవేశించేవారు తెరువబడిన మనస్సుతో, తెరువబడిన – బైబిలుతో ఉండాలని నా ప్రార్థనయై ఉంది. ఇది బాప్తిస్మాన్ని గూర్చిన బైబిలు బోధను యథార్థంగా పఠించడానికిని ఆలోచించడానికిని నడిపిస్తుంది.

కొన్ని సంవత్సరాల క్రిందట, బైబిలు గ్రంథాన్ని చదువుతూ కొన్ని ప్రశ్నలను ఎదుర్కొంటున్న ఒక స్త్రీని నేను దర్శించడం జరిగింది. ఆమె బాప్తిస్మాన్ని గూర్చి అడిగింది, పాపక్షమాపణ నిమిత్తము

మనం బాప్తిస్మం పొందాలని నేను చెప్పాను. ఆమె నన్ను నమ్మనప్పుడు, అపొ. 2:38ని చదువుమని నేను ఆమెనడిగాను. ఆలాటి లేఖన భాగం బైబిల్లో ఎక్కడా లేదని ఆమె అన్నది. ఆమె వద్దనున్న బైబిలు నేను అందుకొని తెరిచాను. అపొ. 2:38 కన్పించలేదు – అక్షరార్థంగా ఆమె దానిని బైబిల్లోనుండి కత్తిరించివేసింది!

మత సంబంధమైన గుంపులన్నీ బాప్తిస్మం పాపక్షమాపణకొరకు అవసరం అనే విషయాన్ని కాదంటాయి. కొందరు బాప్తిస్మమే ఇవ్వరు. ఎక్కువైన ప్రొటెస్టాంట్ గ్రూపులు బాప్తిస్మాన్ని జరిగిస్తున్నా, దానిమీద అంత ప్రాముఖ్యతను వారు చూపరు. బాప్తిస్మాన్ని గూర్చి బైబిల్లో ఎంతో చెప్పబడియుండగా, ఆ గుంపులవారు దానికి ఎందుకు ప్రాముఖ్యత నివ్వరో వారిని గూర్చి ఎరిగినవారు ఆశ్చర్యపోతూ ఉంటారు. ఈలాగున, మన పరిశీలన ప్రారంభిస్తుండగా, ''బాప్తిస్మమిచ్చు,'' ''బాప్తిస్మము'' అనే పదాలను మొదటిగా పరీక్షించుదాం. లేఖనాల్లో ఈ మాటలకు ఏమి ప్రాముఖ్యత యివ్వబడింది?

**బైబిల్లో ''బాప్తిస్మం'' అను పదం**

బాప్తిస్మము పాత నిబంధన యొక్క భావన కాదు. అది మోషే ధర్మశాస్త్రంలో బోధింపబడలేదు లేదా చరిత్ర కాలంలో అది ప్రస్తావించబడలేదు. బాప్తిస్మమును గూర్చిన బోధ క్రొత్త నిబంధన వచ్చేవరకు కన్పించదు. బాప్తిస్మాన్ని పరిచయం చేయడానికి దేవుడు బాప్తిస్మమిచ్చు యోహానును వాడుకున్నాడు.

''బాప్తిస్మమిచ్చు'' మరియు ''బాప్తిస్మము'' అనే పదాలు, గ్రీకు మాటల యొక్క తెలుగు రూపాలు. *Baptizo* అనే క్రియావాచకం డెబ్బై తొమ్మిది సార్లు కన్పిస్తుంది, *baptisma* అనే నామవాచకం ఇరవై రెండు సార్లు కన్పిస్తుంది. అంటే మొత్తం మీద 101సార్లు కన్పిస్తుంది. *Baptistes* అనే పదం బాప్తిస్మమిచ్చువాడుగా యోహానును సూచిస్తూ పద్నాలుగు సార్లు వినియోగింపబడింది. ''బాప్తిస్మమిచ్చు యోహాను'' అని యోహాను తగిన విధంగా పిలువబడ్డాడు. అతడు ''బాప్టిస్టు'' కాడు. *Baptistes* అనే పదాన్ని బట్టి అతడు ''నీట ముంచువాడు.''

బాప్తిస్మాన్ని గూర్చి క్రొత్త నిబంధన ఏడు వేర్వేరు సందర్భాలలో మాట్లాడుతుంది:

1. మేఘములలోను సముద్రములలోను ఇశ్రాయేలీయుల బాప్తిస్మము – ఒకే సారి (1 కొరింథీ. 10:1, 2)

2. అగ్నిలో బాప్తిస్మము (మత్తయి 3:11; లూకా 3:16) – రెండు సార్లు

3. ప్రభువు సహించిన శ్రమల బాప్తిస్మము (మార్కు 10:38, 39) – ఏడు సార్లు

4. పరిశుద్ధాత్మలో బాప్తిస్మము (మత్తయి 3:11) – ఆరు సార్లు. (సువార్తలో ఉన్న సమాంతరపు ప్రతిపాదనలవలనను [మార్కు 1:8; లూకా 3:16; యోహాను 1:33] ప్రభువు యొక్క ప్రతిపాదనల కొటేషన్స్‌వలనను [అపొ. 1:5; 11:16] ఈ సంఖ్యను మూడింటికి తగ్గించవచ్చు.)

5. యోహాను యిచ్చిన నీటి బాప్తిస్మము (మార్కు 1:4, 5) – ముప్పై తొమ్మిది సార్లు. ఈ సంఖ్యను కూడా పదింటికి తగ్గించవచ్చు. ఎందుకంటె ప్రభువైన యేసుకు యోహాను బాప్తిస్మమిచ్చిన ఆరు రెఫరెన్సులతో కలిపి, సువార్త రచనలలో ఒకే విషయం తిరిగి చెప్పడాన్ని బట్టి సంఖ్య పెరిగింది.

6. తన భూ పరిచర్య కాలంలో నీటి బాప్తిస్మాన్ని గూర్చి ప్రభువు ఉపదేశించడం ఆయన శిష్యులు బాప్తిస్మమివ్వడం (యోహాను 3:22, 26; 4:1, 2) – నాలుగు సార్లు (యోహాను ఏ ఉద్దేశంతో యిస్తున్నాడో ఈ బాప్తిస్మం కూడా అదే ఉద్దేశము కొరకై ఉండవచ్చు [మార్కు 1:4; లూకా 3:3], అటు యోహానుకు గాని, యిటు ప్రభువునకు గాని శిష్యులై ఉండగోరినవారికి యివ్వబడింది).

7. క్రొత్త నిబంధనకు సంబంధించిన నీటి బాప్తిస్మం బోధించబడింది (మత్తయి 28:19) – ముప్పై నాలుగు సార్లు.

''పరిశుద్ధాత్మ బాప్తిస్మం'' క్రైస్తవులకందరికి చెప్పేవారు అలాటి పదజాలం బైబిల్లో ఉపయోగించబడలేదంటే ఆశ్చర్యపడవచ్చు. ''పరిశుద్ధాత్మ బాప్తిస్మము'' అనిగాని ''నీటి బాప్తిస్మ'' మనిగాని బైబిలు చెప్పదు, అయితే బాప్తిస్మము పరిశుద్ధాత్మ ''లో'' లేక ''తో'' అని (మత్తయి 3:11), మరియు బాప్తిస్మము ''యొర్దాను నదిలో'' (మత్తయి 3:6) అని సూచిస్తోంది. యేసు పరిశుద్ధాత్మలో బాప్తిస్మమిస్తాడని యోహాను చెప్పాడు. ఆత్మ బాప్తిస్మమియ్యలేదు – అయితే ప్రజలు ఎవరితో ఎవరియందు పొందుతారో ఆయన పరిశుద్ధాత్మ (బాప్తిస్మమిచ్చినవాడు ప్రభువైన యేసు).

**ఆ పదాలను పోల్చడం**

ఈ క్రింది పోలికలన్నీ New American Standard Bible updated edition తర్జుమా చేసిన దానిమీద ఆధారపడ్డాయి.

''బాప్తిస్మమిచ్చు'' మరియు ''బాప్తిస్మము'' డెబ్భై ఏడు సార్లు క్రొత్త నిబంధనలో కన్పిస్తాయి. అవి నీటి బాప్తిస్మాన్ని సూచిస్తున్నప్పుడు బాప్తిస్మము యొక్క ప్రాముఖ్యత సూచింపబడింది. ఏదియెలాగున్నా, ఎన్ని సార్లు అవి ప్రయోగించబడ్డాయనేది దేవునితో మనకున్న బాంధవ్యాన్ని బాప్తిస్మం యొక్క సంబంధం తప్పక చూపనక్కర లేదు. ఎక్కువ సార్లు ప్రయోగించడం ప్రాముఖ్యతను సూచిస్తుందేగాని యింక దేనినీ సూచించదు. ముఖ్యమైన విషయమేమంటే, అన్ని లేఖన భాగాలలో ఏదియు ముందుగా రక్షింపబడినవారికి బాప్తిస్మం యివ్వబడిందని సూచింపదు. ''పాపక్షమాపణ'' మరియు ''రక్షింపబడెను'' అనేవి బాప్తిస్మం తరువాతనే గాని – బాప్తిస్మానికి ముందు ఎక్కడ కన్పించవు (మార్కు 1:4; 16:16; లూకా 3:3; అపొ. 2:38; 22:16; కొలస్సీ. 2:12, 13; 1 పేతురు 3:21).

''ఒప్పుకొను'' (Gk.: *homologeo*) అనేది ఇరవైయ్యారు సార్లు, మరియు ''ఒప్పుదల'' (Gk.: *homologia*) అనేది ఆరు సార్లు కన్పిస్తాయి. దేవునితో సంగతులు సరిపడడాన్ని సూచించడానికి ఒప్పుకొనడం అనే ఈ పద రూపాలు అంతగా అయితే, ఏడు సార్లు ఉపయోగింప బడ్డాయి.

''మారుమనస్సు పొందు'' (Gk.: *metanoeo*) ముప్పై నాలుగుసార్లు, మరియు ''మారుమనస్సు'' (Gk.: *metanoia*) ఇరవైరెండు సార్లు ఉపయోగింపబడింది. ఈ పద రూపాలు పాత నిబంధన క్రిందనున్న యూదులను సూచించడానికి తొమ్మిది సార్లును, యోహాను బాప్తిస్మము కోరినట్టు ఏడు సార్లును, రాజ్యము సమీపంగా ఉన్నందున అవసరమైనట్టు నాలుగు సార్లును, ఇంతకు ముందే క్రైస్తవులైనవారు దేవునితో సరిపడాలనే మెట్లుగా పదిహేను సార్లును, నశించినవారి

(క్రైస్తవేతరులు) ప్రత్యుత్తరంగా ఇరవై ఒక్క సార్లును కనబడతాయి.

''నమ్మి'' (Gk.: క్రియ: *pisteuo*) 240 సార్లును, మరియు ''విశ్వాసము'' (Gk.: నామవాచకం: *pistis*) 243 సార్లును వాడబడ్డాయి. ఇవి బైబిల్లో కీలక పదాలై ఉన్నాయి: దేవునియందు, ప్రభువైన యేసునందు, దేవుని కార్యములందు, ఆయన వాక్యమందు విశ్వసించడంపై క్రైస్తవ్యం ఆధారపడియుంది. ''విశ్వాసం'' (Gk.: *pistis*) మరియు ''నమ్మి'' (Gk.: *pisteuo*) అనేవి రెండు వ్యత్యాసమైన భావనలు లేక తలంపులు కావు. వాటి మధ్యనున్న ఒకే వ్యత్యాసమేమంటే, ''నమ్మి'' అనేది క్రియ (కార్యాన్ని సూచించేది), ''విశ్వాసము'' అనేది నమ్మినవాని హృదయ మన్నదేదో దానిని సూచించే నామవాచకం. చార్టు నెం. 1 చూడు.

## చార్టు - 1

| | |
|---|---|
| ''బాప్తీస్మమిచ్చు''<br>''బాప్తీస్మము'' } | 77 సార్లు |
| ''ఒప్పుకొను''<br>''ఒప్పుదల'' } | 32 సార్లు |
| ''మారుమనస్సు పొందు''<br>''మారుమనస్సు'' } | 56 సార్లు |
| ''నమ్మి''<br>''విశ్వాసము'' } | 483 సార్లు |

**వాటి చర్చనీయాంశాలతో పదాలు**

''నమ్మి'' అనే పదం యితర బైబిలు భావనలతో ఈ క్రింద చూపింపబడినన్ని సార్లు వస్తుంది: రక్షణ – ఆరు సార్లు, నిత్యజీవము – ఏడు సార్లు, క్రొత్త జన్మ – రెండు సార్లు, నీతిని పొందడం – మూడు సార్లు, నీతిమంతులుగా తీర్చబడడం – ఒకసారి, మరియు పాపక్షమాపణ ఒకసారి.

''విశ్వాసము'' అనేది యితర బైబిలు భావనలతో ఈ క్రింద చూపించబడినన్ని సార్లు ప్రస్తావింపబడింది: నీతి – ఏడు, నీతిని పొందుట – ఎనిమిది,[2] రక్షణ – రెండు, మరియు క్షమాపణ – ఒకటి.

ప్రభువైన యేసునందు విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకొనడం అనేవి రక్షణకును, పాపక్షమాపణకును ముందు అవసరతలుగా దేవుడు కోరుతున్నట్టు దాదాపుగా క్రీస్తునందు విశ్వాసముంచే వారందరు నమ్ముతారు. ఈ దీవెనలు పొందడానికి సంబంధించి బైబిల్లో అవి ప్రస్తావింపబడిన త్వరితగతి మీద ఆధారపడి యివి అవసరమని అంగీకరించబడింది. (చార్టు నెం. 2ను చూడు.) మారుమనస్సు, ఒప్పుకొనడం అనేవాటికంటెను, క్రైస్తవేతరుల రక్షణ మరియు పాపక్షమాపణలతో బాప్తిస్మము ఎక్కువగా జతచేయబడినట్టు అనేకులు గ్రహించరు. అది ''నమ్ము'' లేక ''విశ్వాసము'' అనేవి ఎన్ని సార్లో దాదాపు అది అన్ని సార్లు ఉపయోగింప బడింది.

# చార్టు - 2

చర్చనీయాంశాలు

| పదాలు (పద రూపాలు కొన్ని) | రక్షణ | పాపక్షమాపణ | నూతన జీవము | నిత్యజీవము | నీతిమంతులుగా తీర్చబడుట |
|---|---|---|---|---|---|
| ''ఒప్పుకొను'' | 2 | 0 | 0 | 0 | 0 |
| ''మారుమనస్సు'' | 0 | 3 | 0 | 0 | 0 |
| ''నమ్ము'' | 6 | 1 | 2 | 7 | 4 |
| ''విశ్వాసముంచు'' | 2 | 1 | 0 | 0 | 15 |
| ''బాప్తిస్మం పొందు'' | 2 | 3 | 2 | 0 | 0 |

''ఒప్పుకొను'' అనేది రెండే సార్లు వినియోగింపబడింది, ఈ రెండు సార్లు కూడా క్రైస్తవేతరులు రక్షణ పొందడానికి కావలసినట్టుగా చెప్పబడింది:

> అదేమనగా – **యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని,** దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు. ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, **రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును** (రోమా 10:9, 10; నొక్కి పలకడం నాది).

తిమోతి యొక్క ''మంచి ఒప్పుకోలు'' తాను క్రైస్తవుడుగా మారేటప్పుడు అతడు చేసినదై యుండవచ్చు (1 తిమోతి 6:12). యోహాను బాప్తిస్మాన్ని కోరివచ్చినవారు తమ పాపాలను ఒప్పుకొంటూ వచ్చారు (మత్తయి 3:6; మార్కు 1:5). మనుష్యుల యెదుట తనను ఒప్పుకొను వానిని ఆయన తన తండ్రి యెదుట ఒప్పుకొందునని తెలియజేశాడు (మత్తయి 10:32; లూకా 12:8). ఆరంభంలో ఒకడు క్రైస్తవుడైనప్పుడు చేసే ఒప్పుకోలనేది ప్రభువు యొక్క భావమైయుండవచ్చు. హింసాకాండ జరుగుతున్నప్పుడు యేసునందలి విశ్వాసాన్ని తెలిపే ప్రతిపాదనలు కూడా యిందులో చేర్చబడి యుండవచ్చు.[3] క్షమింపబడినట్లు క్రైస్తవుడు తన పాపములను ఒప్పుకొనడం అవసరమని అపొస్తలుడైన యోహాను ప్రస్తావించాడు (1 యోహాను 1:9).

ప్రభువైన యేసు మరణంచేత క్రొత్త నిబంధన ప్రతిష్ఠించబడిన తరువాత, పాపక్షమాపణ కొరకు ''మారుమనస్సు'' అవసరమైనట్టు ముమ్మారు ప్రస్తావించబడింది:

> (యేసు) వారితో ఈలాగు చెప్పెను – యెరూషలేము మొదలుకొని సమస్త జనములలో ఆయనపేరట మారుమనస్సును పాపక్షమాపణయు ప్రకటింపబడుననియు వ్రాయబడి యున్నది (లూకా 24:47).

> పేతురు – మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు

> క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు (అపొ. 2:38).

> ... మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సునొంది తిరుగుడి (అపొ. 3:20).

క్రొత్త జన్మ, రక్షణ, నీతి లేక నీతిమంతులుగా తీర్చబడడం అనేవాటి జతలో మారుమనస్సు ఎన్నడు చర్చింపబడలేదు. బాప్తిస్మం యొక్క జతలోను (మత్తయి 3:8; లూకా 3:8) మరియు కొన్ని సార్లు పాపక్షమాపణ కొరకును (మత్తయి 3:11; మార్కు 1:4; లూకా 3:3; అపొ. 13:24; 19:4) యోహానుచే అది కోరబడింది. దేవుని రాజ్యము సమీపించినది గనుక మారుమనస్సు పొందవలెనని యోహానును, యేసును ప్రకటించారు (మత్తయి ; 3:2; 4:17; మార్కు 1:15). ప్రభువైన యేసుచే మొదటిగా పంపబడినప్పుడు అపొస్తలులు మారుమనస్సును ప్రకటించారు (మార్కు 6:12). ''మారుమనస్సు పొందుటకై నేను పాపులను పిలువవచ్చితిని'' అని ప్రభువు అన్నారు (లూకా 5:32) మరియు మారుమనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకం ఆనందించాలని ఆయన తెలిపాడు (లూకా 15:7). మారుమనస్సు పొందునట్లు పౌలు జనులను ప్రోత్సాహించాడు (అపొ. 17:30; 20:21; 26:20). మారుమనస్సు దేవునిచే కోరబడినట్టు ప్రస్తావించబడింది (అపొ. 5:31; 11:18; రోమా 2:4; హెబ్రీ. 6:1; 2 పేతురు 3:9) క్రొత్త నిబంధన క్రింద ఉన్నవారిచే. క్రైస్తవులుగా మారేవారికి అవసరమైనది కోరబడినట్టును అది ప్రస్తావించబడింది (లూకా 17:4; అపొ. 8:22; 2 కొరింథీ. 7:9, 10; హెబ్రీ. 6:6; ప్రకటన 2:5, 16, 21, 22; 3:3, 19).

రక్షింపబడాలంటే సువార్తయైన వాక్యమును విశ్వసించాలని ప్రభువు తెలిపాడు (లూకా 8:12; మార్కు 16:16). రక్షింపబడాలంటే మనం విశ్వసించాలని నాలుగు సార్లు చూస్తాం (అపొ. 16:31; రోమా 1:16; 10:9; 1 కొరింథీ. 1:21). విశ్వసించడంతో తిరిగి జన్మించడమనేది రెండు సందర్భాలలో ప్రస్తావించబడింది (యోహాను 1:12, 13; 1 యోహాను 5:1). నిత్యజీవము విశ్వాసంతో ఏడు సార్లు కలిసియుంది (యోహాను 3:15, 16, 36; 6:47; 11:26; 20:31; 1 తిమోతి 1:16). పాపక్షమాపణ పొందాలంటే అవసరమైనదేదో చెప్పుటకు ''విశ్వాసము'' అనేది ఉపయోగింపబడింది (అపొ. 10:43) – నాలుగు సార్లు అది *dikaios* అనే గ్రీకు రూపంతో జతచేయబడింది. అది ''నీతిమంతుడిగా తీర్చబడు,'' లేక ''... నుండి విడుదల,'' ''నీతి'' అని తర్జుమా చేయబడింది (అపొ. 13:39; రోమా 10:4, 10; గలతీ. 2:16).

రక్షింపబడడానికి విశ్వాసం అవసరమని రెండు సార్లు ప్రస్తావించబడింది (ఎఫెసీ. 2:8; 1 పేతురు 1:9), మరియు హృదయం శుద్ధీకరింపబడడాన్ని గూర్చి మనం ఒక్కసారి చదువుతాం (అపొ. 15:9). నీతి లేక నీతిమంతులుగా తీర్చబడడం (అనే రెండు పదాలు *dikaios* లేక దాని గ్రీకు పద రూపాలనుండి తర్జుమా చేయబడ్డాయి) అనేవి విశ్వాసంతో పదిహేను సార్లు కలిసియున్నాయి (రోమా 3:22, 26, 28, 30; 4:5, 13–16; 5:1; 9:30; గలతీ. 2:16; 3:8, 24; ఫిలిప్పీ. 3:9; హెబ్రీ. 11:7; యాకోబు 2:24). మరియు హబక్కూకు 2:4నుండి కోట్ చేయబడినట్టు క్రొత్త నిబంధనలో మూడు సార్లు కన్పిస్తుంది.

బాప్తిస్మము రక్షణతో రెండు లేఖన భాగాలతో కలిసి ఉంటుంది (మార్కు 16:16; 1పేతురు 3:21), పాపక్షమాపణ, పాపములనుండి శుద్ధీకరింపబడడంతో మూడు సార్లు (అపొ. 2:38; 22:16; కొలస్సీ. 2:12, 13; ఎఫెసీ. 5:26 కూడా చూడు), మరియు నూతన జీవంతో రెండు సార్లు (రోమా 6:4; కొలస్సీ. 2:12, 13) కలసియుంటుంది. పైగా, నీటిని బాప్తిస్మానికి సాదృశ్యంగా ప్రభువు ఉపయోగించి, క్రొత్త జన్మతో ఆయన జతచేశాడు (యోహాను 3:3–5; తీతు 3:5 కూడా చూడు).

స్పష్టంగా, రక్షణ, క్షమాపణ, నూతన జీవము అనేవాటితో ఒప్పుకొనడం, మారుమనస్సు అనేవాటికంటే బాప్తిస్మమనేది తరచుగా కన్పిస్తుంది. అందువలన, రక్షణకు ఒప్పుకొనడం, మారుమనస్సు అవసరం అనేవారు బాప్తిస్మం కూడా అవసరమని చూడగలగాలి. ''నమ్ముట'' లేక ''విశ్వాసము'' అనేవాటికంటె ''బాప్తిస్మమిచ్చు'' అనే పద రూపాలు ''క్షమాపణ'' ''నూతన జీవము'' అనే పదాలతో ఎక్కువ తరచుగా కలిసియుంటాయి.

**పదాలు కలిసి కన్పించడం**

కోరబడిన పలువిధములగు ప్రత్యుత్తరాలు కలిసి ప్రస్తావింపబడడం. ఒక సందర్భంలో యోహాను బాప్తిస్మంతో జత చేయబడి ''ఒప్పుకొనవలెనని'' చెప్పబడింది (మార్కు 1:5). ఒప్పుకొనుటను పౌలు ''విశ్వాసంతో'' రెండు సార్లు ఉపయోగించాడు (రోమా 10:9, 10). క్రొత్త నిబంధన బాప్తిస్మానికి సంబంధించి గట్టి చేతి ప్రతుల బలములేని (అపొ. 8:37) ఫిలిప్పు ''ఒప్పుకోమన్నట్టు'' ప్రస్తావించబడింది. ''ఒప్పుకొనడం'' ''మారుమనస్సుతో'' కన్పించదు.

''మారుమనస్సు'' ఒకసారి ''నమ్మికతో'' (మార్కు 1:15), ఒకసారి ''విశ్వాసం''తో (అపొ. 20:21), యోహాను ''బాప్తిస్మము'' యొక్క చేరికలో నాలుగు సార్లు (మార్కు 1:4; లూకా 3:3; అపొ. 13:24; 19:4), మరియు క్రొత్త నిబంధన బాప్తిస్మమునకు సంబంధించి ఒకసారి (అపొ. 2:38) కన్పిస్తుంది.

క్రీస్తు రాకను ఎదురు చూచునట్లు యోహాను ''బాప్తిస్మం'' యొక్క చేరికలో ''నమ్మి'' అనే పదం ఒక్కసారి కన్పిస్తుంది (అపొ. 19:4). క్రొత్త నిబంధన బాప్తిస్మమునకు సంబంధించి నేరైన ప్రతిపాదనలలో అది కూడా నాలుగు సార్లు కన్పిస్తుంది (మార్కు 16:16; అపొ. 8:12, 13; 18:8). (గుప్తమైన రూపంలో అది రెండు సార్లు కన్పిస్తుంది [అపొ. 2:38, 44; 16:33, 34.]) అయితే, ప్రశ్నింపబడే చేతి ప్రతుల బలంలో లేక ఆధారంతో అది యింకోసారి కన్పిస్తుంది (అపొ. 8:37) ''విశ్వాసము'' బాప్తిస్మంతో రెండు సార్లు కన్పిస్తుంది (గలతీ. 3:26, 27; కొలస్సీ. 2:12).

పైన చెప్పబడినట్లు బైబిలు పదాలు పోలికవలన ''నమ్మకము,'' ''విశ్వాసము'' అనేవి బహు తరచుగా బాప్తిస్మంతోపాటు కన్పిస్తాయి. మారుమనస్సు ఒప్పుకొనడంతో తక్కువగా కన్పిస్తుంది.

## సంగ్రహం

''బాప్తిస్మమనే'' పదం క్రొత్త నిబంధనలో తరచుగా కన్పించడమే గాక, బాప్తిస్మమనే భావన దేవునిలో ఉద్భవించి, ప్రభువైన యేసు ద్వారా బోధింపబడింది.

బాప్తిస్మమనేది క్రొత్త నిబంధన యొక్క చిన్న అంశంకంటె ఎక్కువైనదని సాధారణంగా అంగీకరించే ఏ యితరమైన అవసరతకంటెను ఎక్కువ పర్యాయములు అది ప్రస్తావించబడింది. క్రొత్త నిబంధనను క్లుప్తంగా చదివినా, బాప్తిస్మం ప్రభువుచేత బోధించబడినదై మాటి మాటికి అది కన్పిస్తుంది.

---

సూచనలు

[1]Henry Wansbrough, gen. ed., The New Jerusalem Bible (New York: Doubleday, 1985), 1875, n6a. [2]క్రొత్త నిబంధనలో హబక్కూకు 2:4నుండి మూడు సార్లు తీయబడిన కొటేషన్లు యిందులో చేర్చబడలేదు (రోమా 1:17; గలతీ. 3:11; హెబ్రీ. 10:38) – నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించును అని చూపడానికి. [3]మనుష్యుల యెదుట ఆయనను ఎరుగననడం, హింసను తప్పించుకొనడానికి గాను ఆయనను ఎరుగననడం అనే భావం అయ్యుండవచ్చు (మత్తయి 10:33; లూకా 12:9 చూడు).

## బాప్తిస్మమందు ఆత్మ సంబంధమైన ఐక్యం

బాప్తిస్మం రక్షణకు సంబంధించింది. ఆ కార్యాన్ని జరిగించడానికి బుద్ధి పుట్టించిన విశ్వాసాన్ని బట్టి ఫలము పొందే విశ్వాస కార్యమిది (అపొ. 2:38; కొలస్సీ. 2:12). బాప్తిస్మం చట్టబద్ధంగా చెల్లాలంటే, భౌతికమైన ఆ కార్యానికి తనను లోబరచుకొనే వ్యక్తి ఆత్మ సంబంధంగా అందులో మునిగియుండాలి. గత పాపాలు అక్కడ క్షమింపబడుతున్నాయని అతడు గ్రహించాలి. ఈ సమాధి, పునరుత్థానాలు గత జీవితాన్ని అంతం చేస్తున్నాయని అతడు గ్రహింపు కలిగియుండాలి. ప్రభువైన యేసుతో అతడు ఒక నూతన బాంధవ్యంలో ప్రవేశిస్తున్నాడనీ, ఆయన ఆధిపత్యాన్ని తాను అంగీకరిస్తున్నాడనీ, అతడు గ్రహించాలి. తన మరణము, సమాధి, పునరుత్థానాలలో యితరులు ఆయనకు ఏమి చేశారో, వాటివలన క్రీస్తు మరణం మనకు పాపక్షమాపణ తెచ్చింది గదా. అదే విధంగా, బాప్తిస్మమందు మనలను పాతిపెట్టి లేపడం అనే యితరులు చేసిన కార్యాన్ని బట్టి మనకు రక్షణ తేబడింది. శరీరంగా మనకు ఆ కార్యము జరుగుతూ ఉండగా, మన హృదయాలు ఆత్మ సంబంధంగా అందులో లీనమై, మన పాపాలు కడిగి వేయబడేలా క్రీస్తు రక్తమందు మనం నమ్మికయుంచాలి (రోమా 3:25).